నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12

- ఉమ్మడి జిల్లాలో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- సీఎం కేసీఆర్ మూడుసార్ల పర్యటనతో మరింత ఉత్సాహం
- బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన

- ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్న శ్రేణులు
- నియోజకవర్గాల్లో అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం




# కార్.. టాప్‌గేర్



నామినేషన్ల గడువుకు ముందే బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం టాప్ గేర్‌లో సాగుతోంది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన నాటి నుంచి ఎడతెరిపి లేకుండా అభ్యర్థులతోపాటు వారి కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. ఖమ్మంలో మంత్రి పువ్వాడ సతీమణి వసంతలక్ష్మి, పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ, ఇద్దరు కుమార్తెలు దీపిక, దీప్తి, మధిరలో లింగాల కమల్‌రాజు కూతురు అభిజ్ఞ వాడవాడలా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నియోజకవర్గంలోని ఊరూరా.. ఇంటింటికీ తిరుగుతూ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభ్యర్థిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే పాలేరు, సత్తుపల్లి, ఇల్లెందు, కొత్తగూడెం, ఖమ్మం నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేయడంతో పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. రెట్టించిన ఉత్సాహంతో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను గడపగడపకూ పంచుతూ.. అందులోని హామీ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే.. ప్రభుత్వ పథకాలు మరింత రెట్టింపు కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని చెబుతున్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ఓటరుగా మీ చేతుల్లోనే ఉందని వివరిస్తూ చేతులు జోడించి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

*- ఖమ్మం, నవంబర్ 8*
*(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

లోపలి పేజీల్లో..

## పదేళ్లలో ఖమ్మాన్ని తీర్చిదిద్దా..

మంత్రిగా ఉండడం వల్లనే రూ.2,500 కోట్ల నిధులు తెచ్చా..

నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ ఇన్ని నిధులు రాలేదు..

అతడి వల్లనే అభివృద్ధి అని తుమ్మల నిస్సిగ్గుగా చెబుతున్నాడు

ఎవరు ఎంతటి అభివృద్ధిని చేశారో నగర ప్రజలు గమనించాలి

డివిజన్ల ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8వ పేజీలో..


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

- పార్టీ అభ్యర్థి మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- వైరా విజయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం
- కారేపల్లి ప్రచారంలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్
- సంక్షేమ పథకాలే తెలంగాణకు శ్రీరామరక్ష: మదన్‌లాల్

8

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్



ఎంపీ నామాతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే కందాళ

## పాలేరులో ఎగిరేది గులాబీ జెండానే..

8వ పేజీలో

నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని కొనే సత్తా ఎవరికీ లేదు

సీఎం కేసీఆర్‌కే ఇక్కడి ప్రజల మద్దతు: ఎమ్మెల్యే కందాళ

పాలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

## వ్యక్తిగత విమర్శలు కాదు.. ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి

- మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి చేసింది శూన్యం
- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మచ్చుకైనా తేలేదు..
- మధిర ఎమ్మెల్యే భట్టిపై బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల విమర్శలు

వివరాలు 08లో..


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కమల్‌రాజు